www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక




Published from : Hyderabad హైదరాబాద్ సంపుటి :10 సంచిక :166 శుక్రవారం 24 జనవరి 2025 పేజీలు :04 వేల : 2.00



## అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తాం

**- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**





మనూరు,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తామని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మనూర్ మండల బాధలుగౌవు గ్రామ పంచాయతీ లో గురువారం ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకమందే విధంగా మా ప్రభుత్వం, నేను కృషి చేస్తానన్నారు. గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుందన్నారు.. ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామన్నారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకొని రావాలని ప్రజలను కోరుతున్నామన్నారు.. అనంతరం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం తనిఖీ చేయడం జరిగింది.. మనూర్ మండల పరిధిలో బిల్లాపూర్ గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో గ్రామ అధికారులు మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కడవేరుగు లో రాష్ట్ర నాలుగవ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**- సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్**




చేర్యాల,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం లోని కడవెరుగు గ్రామంలో రాష్ట్ర నాలుగవ మహాసభల వాల్ పోస్టర్స్ ను సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ తమ నాయకులతో కలిసి ఆవిష్కరణ చేశారు.ఈ నెల 25 నుండీ 28 వరకు సంగారెడ్డి లో జరిగే సీపీఎం పార్టీ నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ పిలుపునిచ్చాడు.అనంతరం అరుణ్ మాట్లాడుతూ...25 నుండీ 28 వరకు రాష్ట్ర మహాసభల సంధర్భంగా 25 న భారీ బహిరంగా సభ పీఎన్ఆర్ గార్డెన్ లో ఉంటుందని,ఈ సభ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బృంద కరత్ గారు,బివి రాఘవులు,పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర నాయకులు నాగయ్య,విరయ్య,సీతారాములు,జూలకంటి రంగారెడ్డి,చుక్క రాములు తదితరులు హాజరౌతున్నారని ఆయన తెలిపారు.ప్రజల తరుపున నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఎం అనునిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుదన్నాడు.అందులో భాగంగానే ఈ నెల 25 నుండీ 28 వరకూ సంగారెడ్డి లో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుగుతున్నాయన్నాడు.ఈ మహాసభలో రాష్ట్ర సామాగ్రాభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేయనున్నారని,మొదటిరోజు భారీబహిరంగ సభను నిర్వహించబడుతుందని,కావున ఈ బహిరంగ సభకు వేలాదిమంది ప్రజలు హాజరై జయప్రదం చేయాలని అరుణ్ విజ్ఞప్తి చేశాడు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి మర్యాల సత్తయ్య,పొనుగొటి శ్రీనివాస్ రెడ్డీ,మహిపాల్,రాజు, శంకరయ్య, బాలయ్య,తరుణ్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ఇస్తాం

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**



అందోల్,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : అందోల్ మండలంలోని నేరెడిగుంట గ్రామంలో గురువారం నాడు గ్రామసభకు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 లో కొనుగోలు చేసిన 5 ఎకరాల్లో భూమిని పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల కాలనీ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తానని ప్రకటించారు. ఆ భూమిలో సర్వే చేసి కాలనీ ఏర్పాటు పనులు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ముందుగా మంత్రి ఈ భూమిని ఏం చేయాలని గ్రామ ప్రజలను అడిగిన తర్వాత వారి అభిప్రాయం తీసుకోని ఆ స్థలంలో నిరుపేద ప్రజలకు ఇళ్లస్థలాలకు పంపిణీ, అక్కడే ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి నిరర్ణయం ప్రకటించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. భూమిని సర్వే జరిపించి లేఅవుట్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని , గ్రామంలోని నిరుపేద లబ్ధిదారులను ఇండ్ల స్థలాలు పంపిణీ కోసం ఎంపిక చేయాలని మంత్రి ఆందోల్ ఆర్డీవో పొందును ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన రోజే నేరేడిగుంట గ్రామానికి ప్రైమరి హెల్త్ సెంటర్కు భూమిపూజ చేస్తానన్నారు. నేరేడు గుంట నుంచి బ్రాహ్మణ పల్లికి కొత్త రోడ్డు, నేరేడుగుంట -ఎర్రారం రోడ్డు వేయిస్తామని తెలియజేసారు. పంటలు సాగు చేస్తున్న వ్యవసాయ భూములున్న వారికి రైతు భరోసా కింద ప్రతి పంటకు 6000 చొప్పున ప్రభుత్వం అందజేయున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు చెప్పారు. రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డుల మంజూరు తో పాటు పాత రేషన్ కార్డులలో పేరు లేని వారికి పేర్ల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు చెప్పారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఆయా పథకాల అమలు కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం గ్రామసభలను ఏర్పాటు చేసి గ్రామసభలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి కి సంక్షేమ పథకాలు అమలయ్యేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామసభలలో దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయం లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి,పట్లోళ్ల రాజు పటేల్,బి.శివరాజ్,లవ్వ కృష్ణగౌడ్,రాజిరెడ్డి, వీరమల్లప్ప, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తండ్రి ఆశయ సాధన కోసమే జాబ్ మేళా

- 500 యువకులకు ఉద్యోగాలు
- జాబ్ మేళాకు విశేష స్పందన
- హాజరైన 110 కంపెనీల హెచ్ఆర్లు
- స్పాట్లో 360 మంది యువకులకు
- నియామక పత్రాలు అందజేత
- టి ఎస్ ఐ డి స మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్



జహీరాబాద్,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : తన తండ్రి మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ ఆశయ సాధన కోసమే మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ టీఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ కల్యాణ మండపంలో మహమ్మద్ ఫరీదోద్దీన్ మెమోరియల్ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని తన సోదరి డాక్టర్ ఆపియా తంజీంతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి కుటుంబ సభ్యులతో కలిసి కూర్చున్నప్పుడు ఒకే మాట



చెప్పేవారు తన చుట్టుపక్కల ఉన్నటువంటి వారు కూడా సుఖసంతోషాలతో ఉండేటట్లు చూసుకోవాలని తన నియోజకవర్గంలోని యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించి వారికి ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించేవారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసమే మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ జాబ్ మేళాకు మార్మూల ప్రాంతమైనటువంటి జహీరాబాద్ పట్టణానికి రాష్ట్ర నలుమూలల నుండి వివిధ పరిశ్రమల నిర్వాహకులు వారి యొక్క హెచ్ఆర్ సిబ్బందిని పంపించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు జహీరాబాద్ ప్రజలకు నిరుద్యోగులకు చక్కటి సదవకాశం కల్పించాలన్న లక్ష్యంతో తన తండ్రి అభిమానులు ఎంతోమంది ఈ జాబ్ మేళా దిగ్విజయం చేసేందుకు రాత్రింబవళ్లు కష్టపడ్డారని అన్నారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 110 పరిశ్రమల నిర్వాహకులు 600 పై మంది యువకులకు ఉద్యోగాల కోసం ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇందులో 360 మంది యువకులకు స్పాట్లోనే నియామక పత్రాలను అందజేయడం జరిగిందని అన్నారు మిగతా వారికి వివిధ కంపెనీలు వారం రోజులు లోపట నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

## దామర్ గిద్ధలో గ్రామసభ




నాగలిగిద్ద,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ విజయవంతం అయింది.ఈ గ్రామసభకు ముఖ్య అతిథిలుగా మండలప్రజా పరిషత్ అధికారి ఎంపిడిఓ. కులకర్ణి మహేశ్వర్ రావు,యం.ఆర్.ఓ శివకృష్ణ, గ్రామ ప్రత్యేక అధికారి ప్రవీణ్ చారి, వ్యవసాయ అధికారి సంతోష్,ఈ.జి.ఎస్ ఉపాధిహామీ పథకం అదనపు అధికారి మురళీ,జెఈ సుధాకర్ పాల్గొన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలకు అర్హులు అయిన సభ్యుల పేర్లు గ్రామ సభలో చదివి వినిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ పండరి నాథ్, కాంగ్రెస్ పార్టీ నేతలు గుండేరావు,సచిన్ పటేల్,అనిల్ పటేల్,గణపతి పటేల్, పార్టీలకు అతీతంగా బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీధర్ రావు పటేల్,మండల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ రఫీ మాజీ స్కూల్ చైర్మన్ రాజు,గైనీ నర్సింలు, టెంట్ హౌజ్ యజమాని రఘు,దళిత వర్డ్ మెంబర్ దశరథ్, విజయ్ కుమార్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వెల్నెస్ ఆస్పత్రి మొదటి వార్షికోత్సవం




సంగారెడ్డి ,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ వారి మొదటి వార్షికోత్సవఓ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెల్నెస్ హాస్పిటల్ లో సెలబ్రేషన్స్ నిర్వహించారు గత ఏడాది నుంచి సర్జరీ చేసుకొని రికవరీ ఆయన పేటెంట్స్ కి శాల్వాల తో ఘనంగా సన్మానించారు.పేషెంట్స్, సిబ్బంది ఆట పాటల తో అలరించారు. ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్ ఎండి లలేష్ వెంకటేష్, మెడికల్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,జీఎం లోకేష్ , మార్కెటింగ్ మేనేజర్ డా శివరామక్రిష్ణ , హెచ్ఆర్ డేవిడ్, డా జహీర్,హర్షవర్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**- మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్**



రాయికోడ్,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగన్ పల్లి గ్రామంలో గురువారం నాడు పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వివిధ పథకాల గురించి గ్రామ సభ నిర్వహించడం జరింగింది, ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ కార్యదర్శి, రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు ప్రభాకర్,సీనియర్ నాయకులు మహంకాళి,రాజు కురుమ,కాశీ రవిపటేల్,రఫిక్ మియా,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన

**- కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం**



నారాయణఖేడ్,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : కురుమ సంఘం 2025సంవత్సరం క్యాలెండర్ ని నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు జీఎస్ ప్రభాకర్ కురుమ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ లో కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ పుష్ప నగేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మాట్లాడుతు రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో కురుమ కులస్తులు భారీ సంఖ్యలో పోటీకి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అంజన్న,నాగల్గిద్దా తాజామాజీ వైస్ ఎంపీపీ పండరి, కురుమ సంఘం మండల అధ్యక్షులు గోపాల్ వల్లూరు సర్పంచ్ పండరి,నావనాథ్,యువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు దశరథ్ కురుమ, సిర్గాపూర్ మండల అధ్యక్షులు సంతోష్,నగేష్,శ్రీకాంత్, జ్ఞానేశ్వర్,జగన్,బీరప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన

**- ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు తుమ్మన్ పల్లి బిఆర్ఎస్ నాయకులు**



ఝరాసంగం,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : అనారోగ్యాలకు గురై ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు. గురువారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఝరాసంగం మండలంలోని తుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన మొర్గి హనుమంతు రెడ్డి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును అయన తనయుడు మొర్గి శ్రీనివాస్ రెడ్డి కి తుమ్మన్ పల్లి బి ఆర్ ఎస్ యువ నాయకులు షేక్ సోహెల్, వెంకట్ రెడ్డి లతో కలిసి చెక్కును హను మంతు రెడ్డి తనయుడు మొర్గి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు.ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశం నర్సపూర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువన్ క్రికెట్ పోటీలో గెలుపొందిన ఉడ్బల్ టీం



జహీరాబాద్,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామంలో జరుగుతున్న భువన్ క్రికెట్ టవర్నమెంట్ లో ఉడ్బల్ మ్యాచ్ ఫైనల్ లో గెలిపోండింది. ఉడ్బల్ మరియు సత్వార్ జట్ల మధ్య జరిగిన పోటీలో మొదట బాటింగ్ చేసిన ఉడ్బల్ జట్టు నిర్ధారిత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది. 86 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన సత్వార్ జట్టు నిర్ధారిత 10 ఓవర్లలలో 8 వికెట్లు కోల్పోయి 76 పరుగులు మాత్రమే చేసింది. దింతో ఉడ్బల్ జట్టు 9 పరుగులతో విజయం సాధించింది. ఈ క్రికెట్ టవర్నమెంట్ బైండ్ల నర్సిములు ఆధ్వర్యంలో నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఫైనలో గెలుపొందిన ఉడ్బల్ టీం కు 25,000 వేలు, రనర్ గా నిలిచిన గా సత్వార్ టీం కు 15,000 వేల రూపాయలు ఎస్ ఐ అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ చెంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బుచ్చనెల్లి మాజీ మాణిక్ రెడ్డి, తీన్మార్ మల్లన్న టీం జహీరాబాద్ ఇంచార్జ్ నర్సిములు నాయకులు వాజీద్ కాంగ్రెస్ యూత్ లీడర్ సలో వొద్దీన్ ఆర్గనైజర్ లు రవి ప్రవీణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## రహదారి భద్రతపై అవగాహన పెంపొందించాలి డాక్టర్ రామ్ధన్

**- ధర్మసాగర్ మండలంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహణ**



ఉమ్మడి వరంగల్ జిల్లా,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : హనుమకొండ: పాఠశాల స్థాయిలోనే రహదారి భద్రతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా పాలనాధికారి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రహదారి భద్రతపై పాఠశాల విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రామ్ధన్ మాట్లాడుతూ, “రోడ్డు భద్రత అనేది కేవలం నియమాలు పాటించడమే కాదు, రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరి భద్రతకూ సమానమైన ప్రాధాన్యత ఇవ్వడం అనేది ముఖ్యంగా గుర్తించాల్సిన అంశం. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల కారణంగా వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. సరైన భద్రతా మార్గదర్శకాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు” అని అన్నారు. అధ్యక్షుడు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, “రహదారి భద్రత ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత. సురక్షితమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలి” అని విద్యార్థులను ప్రేరేపించారు. ఈ సందర్భంగా జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో వ్యాసరచన, వక్తృత్వం, స్కిట్, క్విజ్ పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు కవిత, పద్మజ, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణలు వ్యవహరించారు. మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు 24 జనవరి న హనుమకొండలోని లష్కర్ బజార్ ప్రభుత్వ బాలిక పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని డాక్టర్ రామ్ధన్ తెలిపారు.

## పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

**- ఎమ్మెల్యే మాణిక్ రావు**



ఝరసంగం,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : ఝరాసంగం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 4పథకాల అమలు కోసం నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని రాజకీయాలకు అతీతంగా పథకాలకు లబ్దిదారుల ఎంపిక జరపాలని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అందజేయాలని,పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకోని వారికి, దరఖాస్తు చేసుకున్నా పేరు రాని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ ,మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్ ,పట్టణ అధ్యక్షులు ఎజాస్ బాబా,నాగన్న పటేల్,రాయి కోటి విలాస్,సంగన్న బలరాజ్, ఫయాజ్,అతీక్,అజర్ ఉద్దీన్,సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బప్ప మచ్చేందర్ జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కు ఘన స్వాగతం





నారాయణ ఖేడ్,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బప్ప మచ్చేందర్ కు ఘన స్వాగతం పలికారు. స్వదేశీ పర్యటన ముగించుకొని నారాయణ ఖేడ్ కువస్తున్న సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హైదరాబాద్ లోని విమానాశ్రమానికి వెళ్లి శాలవా గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన ఎంతోమందికి ఆదుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఏ ఆపద వచ్చిన ఏదో ఒకచోట చేరి వారికి సేవలు చేస్తున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గుబ్బప్ప శ్రీనివాస్, శ్రీనివాస్ సాగర్, నాగిరెడ్డి,పందిరి భద్రయ్య,చింతల రాజు, బొమ్మల బాలరాజ్,నివర్తి, బేతయ్య, తథితరులు పాల్గొన్నారు.



# ఫార్మా పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ వెంకటాపూర్ వాసులు తహేసిల్దార్ కు వినతి

కోహీర్,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : కోహీర్ మండలం వెంకట పూర్ గ్రామంలో ఫార్మా పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని కోరుతూ ఆ గ్రామ నాయకులు, గ్రామస్తులు గురువారం నాడు మండల తహేసిల్దార్ కార్యాలయంలో తహేసిల్దార్ బాలశంకర్ కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్బంగా కోహీర్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటా పూర్ గ్రామంలో ఫార్మా పరిశ్రమను దొడ్డిదారిన ఏర్పాటు చేయడాన్ని తామ గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఫార్మా పరిశ్రమ ఏర్పాటుతో తమ గ్రామంలో కాలుష్యం విపరీతంగా పెరిగి పంట పొలాల్లో కలుషిత నీరు చేరి పంటలు పడయ్యే అవకాశం ఉందని, ప్రజలు నిత్యం రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున తాము దీనిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సి సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ కవంపల్లి రాజశేఖర్ యాదవ్, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో తెలంగాణ ప్రజలకు న్యాయం చేసే ఉద్దేశమే లేదు



ఝరాసంగం,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో తెలంగాణ ప్రజలకు న్యాయం చేసే ఉద్దేశమే లేదు ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తులు యెక్కడున్నాయ్ అని కొల్లూర్ గ్రామ పెద్దలు సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు బస్వరాజ్ పాటిల్ అధికారులకు అడిగారు ... సర్వే ల పేర్లతో ప్రజల డబ్బులను ఖర్చు చేస్తున్నారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కేవలం సర్పంచ్ ఎన్నికలు , ఎంపీటీసీ , జెడ్పీటీసీ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఇవన్ని పథకాలు ఇస్తున్నామని తెలంగాణ ప్రజలకు నమ్మ పలుకుతున్నారు తప్పా , ప్రజలకు న్యాయం చేయాలన్న ఉద్దేశం లేదని తెలుస్తున్నది అన్నారు.ఇందిరమ్మ గృహాలు , ఇతర పథకాలు గ్రామసభలో కాకుండా దొంగ చాటున జాబితా లు సిద్ధంగా చేస్తే మాత్రముఅధికారులకు , నాయకులకు గ్రామాల్లో ప్రజలే రానివ్వరు అని అన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

సంగారెడ్డి,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : జనవరి 26 న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాన్ని పెట్టి వేడుకలు నిర్వహించె విదంగా అధికారులకు సూచనలు ఇవ్వాలని ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య కలెక్టరేట్ ఏ ఓ కు వినతిపత్రం పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లాలో అక్కడక్కడా ప్రభుత్వ కార్యాలయల్లో అంబేద్కర్ ఫొటో లేకపోవడం సోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుర్రి చంద్రశేఖర్ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్ మరియు మునిపల్లి మండలం కార్యదర్శి తలారి రవీందర్.తదితరులు ఉన్నారు.



## కలపగూర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



సంగారెడ్డి,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి మండలం కలపగూర్ గ్రామానికి చెందిన రమ, దుర్గయ్యకు కు రూ.1లక్షల 5వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చక్రపాణి చేతుల మీదుగా వారి నివాసం వెళ్లి లబ్దిదారునికి అందజేశారు. చెక్కు రావడానికి కృషి చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, చక్రపాణిలకు లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గ గౌడ్, ఆనంద్, జనార్దన్, అంబరీష్, అజయ్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలి

కోహీర్,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందాలనుకునే వారు తమ దరఖాస్తులను అందుబాటులో ఉండే మీ సేవ,ఇంటర్నెట్ కేంద్రాలో 100 రుసుము తో ఆన్ లైన్ అప్లికేషన్ చేసుకోవాలని మాహాత్మజ్యోతి బాలుర పాఠశాల దిగ్వాల్ ప్రిన్సిపాల్ హరీశ్వర్ రెడ్డితెలిపారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో2025..26 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి ప్రవేశం కోసం ఈ నెల 21 న ప్రారంభమై ఫిబ్రవరి ఒకటో తేదీ లోపు తమ దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు.కులం.ఆదాయం.పుట్టినతేదీ.ఆధార్ ధ్రువ పత్రాలను మరియు పాస్ ఫోటోలతోఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తల్లిదండ్రులను సూచించారు.




## సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తాం

జహీరాబాద్,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : సంక్షేమ పథకాల పంపిణీలో భాగంగా జహీరాబాద్ పట్టణంలోని గడి 21వ వార్డులో ఇందిరమ్మ గృహాల కోసం రుణాలు మంజూరు చేయుటకు అదేవిధంగా కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు రేషన్ కార్డుల్లో కొత్త పేర్లను నమోదు చేయుటకు గురువారం దరఖాస్తులు తీసుకోవడం జరిగినది. ఈ సందర్బంగా జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి వార్డులోని ప్రజలతోని ప్రభుత్వ పథకాల గురించి వివరించి ప్రతి ఒక్కరికి అందేలా లబ్ధిదారుల చేత దరఖాస్తులు చేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సంధ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, జహీరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి టో పాటు అతార్ గోరి పాండు పవన్ ప్రదీప్ అశ్వక్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.




## ఇరక్ పల్లి పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్,నోట్ బుక్స్ పంపిణి

నాగలి గిద్ద,జనవరి 24 ( పెన్ గన్ న్యూస్ ) : నాగల్ గిద్ద మండల పరిధిలోని ఇరక్ పల్లి గ్రామంలో ఎన్ టీ టీ డేటా తిప్పరాజు ప్రసాద్, యూత్ ఫర్ సేవా సభ్యులు చంద్ర శేఖర్ ఆచార్య సహకారం తో రూ 6 వేల విలువ గల స్కూల్ బ్యాగులను ప్రాథమికోన్నత పాఠశాల ఇరక్ పల్లి నందు విద్యార్థులకు మండల విద్యాధికారి మన్మధ కిషోర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు రంజిత్ మాట్లాడుతూ మా విన్నపాన్ని మన్నించి సహకరించినదులకు ప్రాథమిక పాఠశాల ఇరక్ పల్లి ఉపాధ్యాయలు సహకరించిన ప్రతి ఒక్కరికి, అదేవిధంగా తిప్పరాజు ప్రసాద్ మరియు యూత్ ఫర్ సేవా సభ్యులు చంద్ర శేఖర్ ఆచార్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.






పెన్ గన్
తెలుగు దిన పత్రిక
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనాల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
ఫోన్ నెంబర్ : 9441284927

Printed,Published and owned by Thallamalla Yadagiri,Printed at Jyothi Printers,Flat No.5-8-339,Shams nagar,B.T.S Dist - Nalgonda,Pin-508001, Telangana, Phone No: 9441284927,9701678784 Mail id : pengannews@gmail.com,RNI Regn No TELTEL /2015/61272